ఆంధ్రజ్యోతి
SPRING A SURPRISE TO YOUR PARENTS ఆంధ్రజ్యోతి $25



Make AndhraJyothy as your homepage
Online Degrees in as Few as 2 Years
Associate's Bachelor's Master's
Doctoral Certificates Other
ADVERTISEMENT

## కొలరాడోలో సాయిమేఘన నృత్య పాఠశాల వార్షికోత్సవం



కొలరాడో, జులై 21 : కొలరాడోలోని అరోరాలో సాయిమేఘన నృత్య పాఠశాల వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. స్థానిక పార్కర్ మెయిన్ స్ట్రీట్ సెంటర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రవాసాంధ్రులు తరలివచ్చారు కార్యక్రమంలో ముందుగా పాఠశాల వ్యవస్థాపక డైరెక్టర్ శ్రీమతి లావణ్య యమ్మనూర్ స్వాగతోపన్యాసం చేశారు. అనంతరం శ్రీరంజని మజ్జె ప్రారంభించిన సాంస్కృతిక కార్యక్రమాలలో ముందుగా త్యాగరాజు గణేష ప్రార్ధన ఆలపించారు. తదుపరి శ్రావణి, సాహితి, స్నేహ కూచిపూడి నృత్యాభినయంతో ప్రేక్షకులను అలరించారు. అలాగే అభిజ్ఞ, నిఖిత, నీహారిక, అక్షిత, విస్మయ, దీవన, రిత్విక సుమధుర అన్నమాచార్య కీర్తనతో ప్రేక్షకులకు భక్తి తన్మయత్వం కలిగించారు.



అనంతరం సంజన, సన్వి, చరిత జానపద నృత్య ప్రదర్శనమివ్వగా కీర్తి, అనూష, అనన్య, సంజన రామదాసు కీర్తనకు భావయుక్త ప్రదర్శన ఇచ్చారు. నారాయణ తీర్ధ నేతృత్వంలో శ్రీకల అప్పన్న ప్రదర్శించిన అభినయం అందరి మన్ననలు పొందింది. ఇంకా అనన్య, ఖ్యాతి, శలిక ప్రదర్శనంతో పాటు నీలిమ, శంకర్ డ్యూయెట్, మేఘన, అశ్రిత, ప్రత్యూష తదితరులతో కూడిన బృంద నృత్య ప్రదర్శనం కూడా అందర్నీ ఆకట్టుకున్నాయి. శ్రీమతి రాజశ్రీ అప్పన ప్రదర్శనతో పాటు పాఠశాల ఉపాధ్యాయురాలు శ్రీమతి లావణ్యకు ప్రత్యేక ప్రశంసలు లభించాయి. డాక్టర్ ఉమాశంకర్ యమ్మనూర్ కృతజ్ఞతలు తెలియజేస్తూ, కార్యక్రమ నిర్వహణకు విశేష కృషి చేసిన డాక్టర్ పిఆర్ఎ. బాబు గురించి ప్రత్యేకంగా ప్రస్తావించి అభినందించారు. పిమ్మట సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్ధులకు శ్రీధర్ తలంకి బహుమతులు ప్రదానం చేశారు. శ్రీమతి శ్రీదేవి గరిమెళ్ళ, కిరణ్ వేల్పూరి, శ్రీధర్ దొంతుల వ్యాఖ్యానం వేడుకలకు వన్నెతెచ్చింది. చివరగా విందు భోజనంతో వార్షికోత్సవ వేడుకలు ముగిశాయి.

- ఎమ్మెల్యే రామారావు అరెస్టుకు నిరసనగా గుండు గీయించుకున్న మాజీ మేయర్ బంగి అనంతయ్య
- విశాఖలో భాజపా 'పప్పు సత్యాగ్రహం'



ePaper New
జిల్లాల వార్తలు
-- Select District --
Advt. Here for $1/Month*
For Best Andhra Matrimonials
Exclusive Matrimony Portal for Telugus
Andhrajyothy Articles
HELP THEM
సందర్భం
కొత్త పలుకు
ప్రాణహిత
విరోధినామ సంవత్సరం పంచాంగం 2009-2010
వివిధ Archives 2007 onwards
Add ఆంధ్రజ్యోతి in your site
ఆంధ్రజ్యోతి 2009